నేటి దినపత్రిక
సూర్య
సోమవారం
12 ఫిబ్రవరి
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్

# అప్రమత్తంగా ఉండండి



- అనారోగ్య సమస్యలకు కారణాలపై అన్వేషణ
- ట్యాంకర్లతో నీటి సరఫరాపై మందస్తు సమాచారం అవసరం
- ఇంటింటి సర్వేలో అన్ని వివరాలు నమోదు చేయండి
- డయేరియా అనుమానిత కేసులపై అధికారులతో సమీక్ష

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు నగరంలో పలువురు అస్వస్థతకు గురవడానికి సంబంధించి పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు అధికారులంతా అప్రతమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. వాంతులు, విరేచినాలతో బాధపడుతూ గుంటూరు జీజీహెచ్‌లో పలు కేసులు నమోదువుతున్న నేపథ్యంలో మంత్రి విడదల రజిని ఆదివారం కలెక్టర్‌తోపాటు, ఆయా విభాగాల ముఖ్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ అనారోగ్య సమస్యలకు సంబంధించిన కారణాలపై అన్వేషణ కొనసాగుతున్నదని చెప్పారు. ఇప్పటికే ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించామని 2



మృతుల కుటుంబాలకు

## ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు, నజీర్ డిమాండ్

ఫిర్యాదు చేసినా పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కలుషిత నీటి వల్ల చనిపోయిన కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్, మాజీ మంత్రి నక్క ఆనంద్ బాబు, టీడీపీ రాష్ట్ర నాయకులు కనపర్తి శ్రీనివాస్ రావు తదితరులు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్బంగా నసీర్, మాజీ మంత్రి ఆనందబాబు మాట్లాడుతూ గుంటూరు తూర్పులో కొన్ని నెలలుగా కలుషిత నీటి గురించి వాటర్ రిజర్వాయర్ల ద్వారా స్థితిని గురించి నగర కమిషనర్ కి, అధికారుల దృష్టికి చాలా సార్లు తీసుకెళ్లిన క్షేత్రస్థాయిలో ఎక్కడ పట్టించుకున్న దాఖలు లేవని నగర్ మేయర్ గాని, శాసనసభ్యుడు గానీ అటువైపు తొంగి చూసిన దాఖలు లేవని ఈరోజు కలుషిత నీటి వల్ల మిగతా 2లో...

టీడీపీ పతాకాన్ని తగలబెట్టిన వారిని

## శిక్షించాలి

పచ్చలతాడిపర్రులో టీడీపీ రాస్తారోకో



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు మండలం పచ్చల తాడిపర్రు గ్రామంలో వైసీపీకి చెందిన వారు తెలుగుదేశం పార్టీ పతాకాన్ని తగలబెట్టి జండాకున్న తాడుతో బస్సు షెల్టర్ పై వైసీపీ జెండాను కట్టిన ఘటన నిన్న రాత్రి చోటు చేసుకుంది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అభిమానులకు జాతీయ పతాకం వంటి తెలుగుదేశం పార్టీ జెండాను తగల పెట్టిన నేపథ్యంలో పొన్నూరు పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పచ్చలతాడిపర్రు గ్రామంలో రోడ్డుపై బైఠాయించి, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జెండాను తగలపెట్టిన వైసీపీ పుష్కర మూకలు వికృతి ఆనందం పొందుతున్నాయని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో లభిస్తున్న ఆదరణ చూసి మిగతా 2లో...



## సహకార సంఘాన్ని అభివృద్ధి దిశగా నడపాలి

రైతుల మనన్నలు పొందాలి : శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపి రైతుల మనన్నలు పొందాలని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. అవనిగడ్డ పి.ఎ.సి.ఎస్ చైర్ పర్సన్‌గా ఆదివారం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం పి.ఎ.సి.ఎస్ ఆవరణలో నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు మాట్లాడుతూ పేదల మనస్సు గెలిచిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మరో సారి తప్పకుండా గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓడిపోతారనే భయంతోనే మిగిలిన ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి పొత్తులతో పోటీ చేస్తున్నాయని విమర్శించారు. 2 వ పర్యాయం గతం కంటే పేద ప్రజలకు జగన్ మోహన్‌రెడ్డి మంచి చేస్తారని సింహాద్రి అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపడుతున్న రేపల్లె శ్రీనివాసరావును ఉద్దేశించి సొసైటీని అభివృద్ధి చేయాల్సిన భాధ్యత తనపైనే ఉందని రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను రైతులకు ఎప్పటికప్పుడు తెలియచేస్తూ అభివృద్ధి పరచాలన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగ జోనల్ ఇన్‌చార్జ్ కడవకొల్లు నరసింహారావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రేపల్లె శ్రీనివాసరావు మిగతా 2లో

## 14 నుండి ఉద్యమానికి సిద్ధం




27న చలో విజయవాడ

సోమవారం మంత్రుల బృందంతో భేటీ

చర్చల సఫలం కాకుంటెబ్ ప్రత్యక్ష పోరాటమే...

ఏపీ జేఏసీ చైర్మన్ బండి శ్రీనివాసరావు

సెక్రటరీ జనరల్ జి. హృదయరాజు 2

(మొదటిపేజీ తరువాయి)

### మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

గత మూడు రోజుల్లో ఇద్దరు చనిపోయారని 30 మంది వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని రిజర్వాయర్ నుండి పైపుల ద్వారా వచ్చే నీరు పైపులు మరమ్మత్తుల వల్ల ఉచితంగా మారుతుందని మున్సిపల్ సిబ్బంది రోజు 200 నుండి 300 శాంపిల్స్ సేకరించి వాటిని పరీక్షించాల్సి ఉండగా పరీక్షించ పోవడం వల్లే వారు ఆ డ్యూటీని సక్రమంగా చేయమపో వడం వల్ల ఇలా జరిగిందని 10 రోజులనుండి నీటి శాంపిల్స్ ని పరీక్షంచలే దని ఈ మరణాలు కారణం ముమ్మాటికి ప్రభుత్వం, నగరపాలక సంస్థనని, చనిపోయిన వారి కుటుంబాలకు ఐదు లక్షల రూపాయలను అందజేసి వారి కుటుంబాలకు అండగా ఉండాలని హాస్పటల్లో ఉన్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తున్నామని గుంటూరు తూర్పు నియోజక వర్గంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ నీటిని కాచి వడపోసి తగిన జాగ్రత్తలు తీసుకుంటూ నీరుని తాగాలని, దీనిని ఉన్నతా ధికారులకు దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకొని పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలియజేశారు. నక్క ఆనంద్ బాబు మాట్లాడుతూ గుంటూరు నగరంలో కలుషిత మంచినీటి సరఫరా ఇద్దరు చనిపోవడం దురదృష్టకరమని డయే రియా వలన ప్రభుత్వ ఆసుపత్రిలో గాని ప్రైవేట్ హాస్పిటల్లో గాని కుప్పలు తెప్పలుగా చికిత్స పొందుతున్నారని ముఖ్యంగా దళితులు నివసించే ప్రాంతా లలో ఈ కలుషిత నీటి తీవ్రత కనబడుతుందని ప్రభుత్వం ఎప్పటికైనా మొద్దు నిద్ర లేచి బాధితులకు న్యాయం చేయాలనీ చికిత్స పొందుతున్న వారికి వైద్యం అందివాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు గొల్ల ప్రభాకర్,మహంకాళి నరసింహ రావు, శ్రీను నాయక్, యల్లావుల అశోక్, సూరే శ్రీను, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### సహకార సంఘాన్ని అభివృద్ధి దిశగా నడపాలి

పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నాడని, పార్టీకి సేవలందించిన వారిని పార్టీ ఎల్లప్పుడూ గుర్తిస్తుందని, ఆ గుర్తింపులోనే భాగంగా ఎం.ఎల్.ఏ సింహాద్రి రమేష్ బాబు ఈ నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం అన్నారు. డ్వాక్రా మహిళలకు తక్కువ వడ్డీతో ఎక్కువ ఋణాలు వేరే బ్యాంక్‌ల కంటే సొసైటీల ద్వారా నే ఇస్తున్నారని, సొసైటీల ద్వారా రైతులకు ఇచ్చే ఋణాలలో కులం, మతం పార్టీలు చూడకుండా అందరికి న్యాయం చేయాలని కడవకొల్లు సూచించారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీనివాసరావు మాట్లాడుతూ తనకు సహకరించిన కడవకొల్లు నరసింహారావుకు చైర్మన్ గా అవకాశం కల్పించిన ఎం.ఎల్.ఏ సింహాద్రి రమేష్ బాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేశారు. సంఘం ద్వారా రైతులకు అందించే ఋణాలు సకాలంలో అందించడానికి కృషి చేస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనును దుసాలువా, పూలమాలలు, బొకేలతో అభినందించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎం.పి.పి తుంగల సుమతీ దేవి, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు గరికిపాటి వెంకటేశ్వరరావు, లంకమ్మ అమ్మవారి ట్రస్ట్ బోర్డు చైర్మన్ అన్నపరెడ్డి రామదాసు, కొత్తపేట పి.ఎ.సి.ఎస్ చైర్మన్ బడే వెంకటేశ్వరరావు, ఎం.పి.టి.సి సభ్యులు తోట గణేష్, మండల బూత్ కన్వీనర్ కొల్లాల మధుసూదనరావు, పార్టీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గాజుల జయగోపాల్ లతో పాటు పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండండి



(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. ఆ కమిటీ అన్ని వివరాలను సూక్ష్మస్థాయిలో తెలుసుకోవాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పనిచేయాలని చెప్పారు. అస్వస్థత కేసులు నమోదవుతున్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటి అందజేస్తున్న విషయంపై స్థానికులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. ఇంటింటి సర్వే పకడ్బందీగా జరిగేలా చూడాలన్నారు. ఎక్కడా నిర్లక్ష్యంగా ఉండరాదని చెప్పారు. అధికారు లంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు

**సమస్యలుంటే 8341396104 నం.కు ఫోన్ చేయొచ్చు**

సమీక్ష సమావేశం అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలోనే మంత్రి విడదల రజిని మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాంతులు, విరేచనాలతో బాధపడేవారు ఎవరైనా సరే 8341396104 నంబ రుకు ఫోన్ చేయాలని కోరారు. 24 గంటలూ ఈ నంబరు అందుబాటులో ఉంటుందన్నారు. హెల్ప్ లైన్ నంబరుకు ఫోన్ చేయడం ద్వారా వైద్యం పొందే విషయంలో తగిన సహాయసహకారాలు అందుతాయని వెల్లడించారు. అనుమానిత ప్రాంతాల్లో మంచినీటి శాంపిళ్లను తీసుకున్నామని తెలిపారు. వాటిని పరీక్షలకు పంపామన్నారు. నగరంలో ఒకేచోట నుంచి ఈ కేసులు రావడం లేదని చెప్పారు. ఉదయం నుంచి పరిస్థితి అదుపులోనే ఉందని తెలిపారు. కొత్తకేసులు నమోదుకావడం లేదన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. బాధితులకు అత్యున్నత వైద్యం అందిస్తున్నామని తెలిపారు. నగరంలోని అన్ని యూపీహెచ్‌సీల్లో 24 గంటలపాటు మెరుగైన వైద్యం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. సోమవారం కూడా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో కలెక్టరేట్‌లో మరో సారి రివ్యూ నిర్వహిస్తామన్నారు. పరిస్థితి పూర్తి స్థాయిలో అదుపులోకి వచ్చేవరకు అత్యవసర స్థితి కొనసాగుతుందని వెల్లడించారు.

**రాజకీయాలు మానుకోండి**

శవరాజకీయాలు మానుకుంటే మంచిదని ప్రతిపక్ష పార్టీలకు మంత్రి విడదల రజిని సూచించారు. డయేరియా అంటూ విష ప్రచారాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. పరీక్షల్లో నిర్ధారణ కాకుండానే, నివేదికలు పూర్తిస్థాయిలో అందకుండానే డయేరియా అని ప్రచారం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. టీడీపీ హయాంలో 2018లో గుంటూరు నగరాన్ని డయేరియా వణికించిందని చెప్పారు. ఏకంగా 10 ప్రాంతాల్లో డయేరియా విజృంభించింది దని గుర్తుచేశారు. అప్పట్లో 24 మంది చనిపోయారని, ఏకంగా 2400 మంది డయేరియా బారిన పడ్డారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అంటే అదని, అంతమంది చనిపోతున్నా అప్పట్లోటీడీపీ పట్టించుకోలేదని దుయ్యబట్టారు. రోడ్లు ఇష్టానుసారం తవ్వేసి, మురుగుకాలువలు, మంచినీటిపైపులైన్లను ఏకంగా చేసిన పాపం ఫలితంగానే అప్పట్లో అంతమంది చనిపోయారని, వేలాదిమంది అస్వస్థతకుగురయ్యారని ధ్వజమెత్తారు. ఇప్పుడు తమ ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తున్నా.. బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. లేని సమస్యను ఉన్నట్లుగా చూపి, లబ్ధి పొందాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయన్నారు. ఇలాంటివారికి ప్రజలే బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. సమీక్ష సమావేశం, విలేకరుల సమావేశాల్లో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, మేయర్ కావటి మనోహర్‌నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి, డీఎంఅండ్‌హెచ్‌వో విజయలక్ష్మి, ఆర్డీ శోభారాణి, జీజీహెచ్ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ పతాకాన్ని తగలబెట్టిన వారిని శిక్షించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఓర్వలేక కుక్క మూతి పిండెలు పచ్చలతాడిపర్రు గ్రామంలో అర్ధరాత్రి టిడిపి జెండాను తగలబెట్టి తమ నీచ నిక్రష్ట రూపాన్ని బయటపెట్టుకున్నాయని దు య్యబట్టారు. ఇటువంటి పిరికిపంద చర్యలతో టిడిపి కార్యకర్తలు అభిమానులు నాయకుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయలేరని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక ఇలాంటి నీచపు చర్యలకు పాల్పడిన వైసిపి గుండాలను పోలీసులు అరెస్ట్ చేయాలని లేదంటే న్యాయపోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. గతంలో కూడా అదే ప్రాంతంలో టిడిపి జెండా దిమ్మెను కూల్చి రెచ్చగొట్టే చర్యలకు పూనుకున్నారని అప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు తగిన చర్యలు తీసుకోకపోవడం వలనే మళ్లీ ఇలాంటి ఘట నలు పునరావృతమయ్యాయని వారు ఆరోపించారు. ఇలాంటి చర్యలు పునరా వృతం అయితే సహనానికి ఒక హద్దు ఉంటుందని పోలీసు యంత్రాంగం గుర్తుంచుకోవాలని నిందితులను కఠినంగా శిక్షించకపోతే గ్రామాలలో ఇలాంటి అసాంఘిక చర్యలకు పూనుకొని శాంతి భద్రతలు లోపిస్తాయని తెలియజేశారు. జి బీసీ రోడ్డుపై బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులను పోలీస్ యంత్రాంగం నిరసన ఆపే ప్రయత్నం చేసి విఫలమైంది. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు వారు హామీ ఇవ్వటంతో రాస్తారోకోను రమించారు. అనంతరం పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, నిడుబ్రోలు అధ్యక్షులు జాగర్లమూడి సుధీర్, పొన్నూరు నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎద్దు సొంబాబు, పచ్చలతాడిపర్రు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యలవర్తి శేషగిరిరావు, నాయకులు సోమేపల్లి శ్రీనివాసరావు, మల్లంపాటి వాసు, మధు, చిల్కా రవి, బాజీ సాహెబ్, నిమ్మగడ్డ ధర్మారావు, హుస్సేన్, మున్నంగి సుబ్బారెడ్డి, గరిగంటి సాయిబాబు, చిల్కా విజయ్, సందీప్ గౌడ్, బాజీ, అప్పారావు, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# 14 నుండి ఉద్యమానికి సిద్ధం

27న చలో విజయవాడ

సోమవారం మంత్రుల బృందంతో భేటీ

చర్చల సఫలం కాకుంటేబ్ ప్రత్యక్ష పోరాటమే...

ఏపీ జేఏసీ చైర్మన్ బండి శ్రీనివాసరావు

సెక్రటరీ జనరల్ జి. హృదయరాజు

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఉద్యోగుల సమస్యల సాధన కై ఇక ప్రత్యక్ష పోరా టం చేయాలని ఉద్యోగ సంఘాలు ఐ కా సా నిర్ణయించటం జరిగిందనీ సోమ వారం మంత్రుల బృందం తో జరిగే చర్చలు విఫలం అయితే ఈ నెల 14 వ ఉద్యోగుల ఉద్యమ బాట పడుతున్నామని 27 తేదీ చలో విజయవాడ చేపట్టి ఉద్యోగుల సత్తా నిరూపిస్తామని ఏపీ జేఏసీ చైర్మన్ బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జి. హృదయ రాజు తెలిపారు. గాంధీనగర్ ఎన్జీవో హోం లో ఆదివారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఉద్యమ కార్యాచరణ, తమ ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి హక్కుగా వివిధ పద్దుల కింద రావలసిన బకా యిల జాబితాను ప్రకటించారు. 12వ పిఆర్సీ లో మధ్యంతర భృతి 30% చెల్లింపు, పెండింగ్ లో ఉన్న రెండు డీఏల సొమ్ములు, సిపిఎస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఎ లను 90శాతం నగదు రూపంలో చెల్లించడం, పిఎఫ్, ఏపీ జి ఎల్ ఐ రుణాలు, క్లైములు, 11వ పిఆర్సీ లో చెల్లించాల్సిన సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్, మెడికల్ రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటుగా 1-9-2004 ముందు నోటిఫై అయిన తర్వాత నియామక ఉత్తర్వులు పొందిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పాత ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అన్ని నెట్వర్క్ హాస్పిటల్స్ లో ఇహెచ్ఎస్ కార్డుల ద్వారా నగదు రహిత వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు మంజూరు చేయటం, ఉపాధ్యాయులకు అప్రెంటిస్ విధానాన్ని అమలు చేసేలా విడుదలైన జీవో 117 ను రద్దు చేయటం, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, ఎన్.ఎం.ఆర్, రోజువారి జీతం, పార్ట్ టైం, ఫుల్ టైం విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించటం, ప్రభుత్వ, పంచాయతీరాజ్ టీచర్లకు ఉమ్మడి సర్వీసు రూల్స్ అమలు చేయటం, గురుకులాలు, సొసైటీ, పబ్లిక్ సెక్టార్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంపు వంటి అంశాలతో కూడిన తమ డిమాండ్ లను సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అందజేస్తామన్నారు. సోమవారం నాడే మంత్రుల బృందంతో చర్చించేందుకు ఉద్యోగ సంఘ నాయకులు రావాలని ప్రభుత్వం ఆహ్వానించిందని వారితో కూడా తమ డిమాండ్లపై చర్చించనున్నట్లు వివరించారు. వారితో చర్చల అనంతరం వచ్చిన ఫలితాల తర్వాత ఉద్యమ వేడి ఎలా ఉంటుందో జేఏసీ నేతలు వివరించారు. 14వ తేదీన నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు కావడం, తహసిల్దారు, సబ్ కలెక్టర్, కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పణ, 15, 16 తేదీల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్నం భోజన విరామ సమయంలో తాలూకా కేంద్రాలు, పాఠశా



లల్లో నిరసన కార్యక్రమాలు, 17వ తేదీన తాలూకా కేంద్రాల్లో ర్యాలీలు, ధర్నా చేపట్టడం, 20వ తేదీన జిల్లా కలెక్టరేట్ల వద్ద ర్యాలీ, ధర్నా నిర్వహణ, 21 నుం చి 24 వరకు రాష్ట్ర నాయకులు అన్ని జిల్లాల్లో పర్యటించి 27వ తేదీన చేపట్టి నున్న చలో విజయవాడకు ఉద్యోగులను సిద్ధం చేస్తామని చెప్పారు. ఈసారి జరిగే ఉద్యమం ద్వారా ఇప్పటివరకు అపరిష్కృతంగా ఉన్న అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఉద్యోగ సంఘాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయ న్నారు. పత్రికా సమావేశం అనంతరం అప్ప జేఏసీ చైర్మన్ బండి శ్రీనివాసరావు తదితర రాష్ట్ర జేఏసీ నేతలు ఉద్యమ గోడపత్రికను ఆవిష్కరించారు.. సమావేశంలో జేఏసీ డిప్యూటీ సెక్రటరీ జనరల్ కె. శివారెడ్డి, కో చైర్మన్లు హెచ్. తమ్మన్న, కెవిఎస్ ప్రసాద్, డి. చంద్రశేఖర్, ఎన్. చంద్రశేఖర్,జిల్లా అధ్యక్షులు ఎ.విద్యా సాగర్ ఉల్లి కృష్ణ సెక్రటేరియట్ సభ్యులు వెంకటేశ్వర్లు, హరనాథ్, శోభన్ బాబు, బి. సేవానాయక్, రఘుబాబు, వెంకటేష్ బాబు, ఎం. శ్రీనివాసులు, ఎస్. విద్య రాష్ట్రంలోని జిల్లాల జేఏసీ చైర్మన్లు, సెక్రటరీ జనరల్స్, మహిళా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గురక వ్యాధికి అత్యాధునిక వైద్యం





**గురక వ్యాధి నివారణ పై పరిశోధనలు జరిపాం.**

**సమస్యాత్మక గురక వ్యాధి నివారణే ఐఎస్ఎస్ఎ లక్ష్యం**

**స్నోర్ కాన్-2024 సదస్సులో పద్మశ్రీ డాక్టర్ మోహన్ కామేశ్వరన్**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** సమాజంలో మారుతున్న జీవనశైలి కారణంగా ప్రతి మనిషి అనేక వ్యాధుల బారిన పడిన సందర్భాలలో వైద్యులు ఆ వ్యాధిని సకాలంలో గుర్తించడంలో వైద్యులు తాము అభ్యసించిన వైద్య పరిజ్ఞానంతో పాటు రోగి మానసిక స్థితిని కూడా పరిశీలించాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మోహన్ కామేశ్వరన్ అన్నారు. గురక వ్యాధి నివారణ కోసం ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఫర్ స్లీప్ అప్నియా (ఐ.ఎ.ఎస్.ఎస్.ఎ) ప్రతి ఏటా దేశంలో వివిధ ప్రాంతాలలో 'స్నోర్ కాన్' పేరుతో నిర్వహిస్తున్న సదస్సుకు ఈ ఏడాది విజయవాడ నగరం వేదికైంది. ఎ.ఒ.ఐ.(అసోసియేషన్ ఆఫ్ ఓటోలారిన్గాలజిస్ట్స్, ఎ.పి.) ఎ.ఒ.ఐ. ( విజయవాడ విభాగం) సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని సాగర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంగణంలో ఆదివారం ఈ సదస్సు జరిగింది. డాక్టర్ విద్యాసాగర్ అతిథులకు ఆహ్వానం పలికారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోహన్ కామేశ్వరన్ మాట్లాడుతూ గురక వ్యాధి నివారణ కోసం ప్రపంచంలో జరిగిన, జరుగుతున్న వివిధ పరిశోధనల ఫలితాలను వివరించారు. గురక వ్యాధిగ్రస్తులకు అత్యాధునిక వైద్య విధానాల ద్వారా చికిత్స అందించడమే లక్ష్యంగా ఐ.ఎ.ఎస్.ఎస్.ఎ. పనిచేస్తోందన్నారు. సాధారణంగా శ్వాస కోశంలో వచ్చే సమస్యలే మనిషి గురక వ్యాధికి కారణం అవుతాయన్నారు. ఈ వ్యాధి ప్రారంభంలో సమస్యగా కనిపించకపోయినప్పటికీ తీవ్రమయ్యాకొద్దీ రోజువారి జీవితంలో పలు మానసిక సమస్యలు సంభవిస్తాయన్నారు. కొన్ని సందర్భాలలో ఊబకాయం వల్ల కూడా కొంతమంది వ్యక్తులు గురక వ్యాధి బారిన పడుతున్నారన్నారు. గురక వ్యాధి వల్ల ప్రధానంగా సుఖ నిద్ర ఉండదన్నారు. తమతో కలిసి జీవించే వారి సంతోషానికి కూడా ఇదొక పెద్ద అవరోధమన్నారు. యాంటీ డిప్రెషన్ కూడా గురక వ్యాధికి ఒక కారణమన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి నివారణ కోసం గత ఐదు దశాబ్దాలుగా పరిశోధనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ వ్యాధి బారిన పడినవారికి కొన్ని సందర్భాలలో నిద్రించే సమయంలో కొన్ని క్షణాల పాటు శ్వాస అందక ఉలిక్కిపాటుకు గురై వెంటనే మెలకువ వచ్చేస్తుందన్నారు. వైద్యరంగంలో జరుగుతున్న పరిశోధనల కారణంగా ఈ వ్యాధికి మూల కారణం కనుగొని శస్త్ర చికిత్సలు కనుగొనడంలో వైద్య పరిశోధకులు విజయం సాధించారన్నారు. కొంతమంది చిన్నారుల్లో కూడా ఈ వ్యాధి లక్షణాలు ఉంటాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ వ్యాధి బారిన పడిన వారికి అవసరమైనంత రాత్రి నిద్ర ఉన్నప్పటికీ పగటిపూట కూడా చాలా నీరసం, అసహనం వంటివి కలుగుతాయన్నారు. ఇటీవల కాలంలో ఔషధ రంగ పరిశోధనల కారణంగా ఈ వ్యాధి నివారణ కోసం శస్త్ర చికిత్సలతో పని లేకుండా ఔషధాల ద్వారా కూడా నయం చేయవచ్చన్నారు. ఔషధాలు లేకుండా కూడా ఈ సమస్యను అధిగమించేందుకు ప్రపంచవ్యాప్తంగా వినియోగిస్తున్న పరికరాల గురించి సోదాహరణంగా వివరించారు. హైదరాబాద్ కు చెందిన డాక్టర్ దీన్ దయాళ్ మాట్లాడుతూ పగటి వేళలో చాలా మత్తుగా, బద్ధకంగా ఉంటుందని రోగి చెప్పినప్పుడు లేదా పగటి వేళల్లో నిద్రపోవాలనిపిస్తుందని గాని చెపితే అతనికి తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించడం అవసరమని పేర్కొన్నారు. వీటితో పాటు అబ్ స్ట్రక్టివ్ స్లీప్అప్నియా (ఒ.ఎస్.ఎ) వ్యాధి కూడా ఇటీవల కాలంలో పెరుగుతోందన్నారు. ఈ వ్యాధికి గతంలో కంటే ఇప్పుడు మరింత మెరుగైన వైద్య విధానాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఆహారపు అలవాట్లు, మద్య, ధూమపానం వంటి అలవాట్ల కారణంగా శ్వాస కోశ కండరాలు బలహీనంగా మారడం వల్ల ఈ వ్యాధి వస్తుందన్నారు. ఈ వ్యాధి నివారణపై వస్తున్న పరిశోధన అంశాలను వైద్యులు ఎప్పటికప్పుడు తెలు సుకోవాలని సూచించారు. స్నోర్ కాన్ కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ పి. ఎస్. ఎన్. మూర్తి, డాక్టర్ శ్రీనివాస్ కిషోర్, వికాస్ అగర్వాల్, పి. విజయ్ కృష్ణ న్, శింగరి ప్రభాకర్ తదితరులతో సహా జాతీయస్థాయిలో ప్రసిద్ధి పొందిన పలువురు వైద్య రంగ ప్రముఖులు సదస్సులో పాల్గొని గురక వ్యాధి నివారణపై వివిధ అంశాలను చర్చించారు. సదస్సులో పలువురు సీనియర్ వైద్యులను సత్కరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఒక రోగికి శస్త్ర చికిత్స చేస్తూ ప్రత్యక్ష ప్రసారం ద్వారా సదస్సుకు హాజరైన వైద్యులకు ప్రదర్శించారు.

## పిల్లలలో తీవ్రమైన చెవి ఇన్ఫెక్షన్లు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** తీవ్రమైన చెవి ఇన్ఫెక్షన్లు ను అక్యూట్ ఓటిటిస్ మీడియా అని కూడా పిలుస్తారు. ఇవి సాధారణంగా పిల్లల్లో కనిపించే రుగ్మతలు. చెవిమధ్యలో మంట, ఇన్ఫెక్షన్ వల్ల సంభవిస్తుంటాయి. ఇది లక్షణాలను నిర్వహించడానికి, చెవి ఇన్ఫెక్షన్లతో సంబంధం ఉన్న అసౌకర్యాన్ని తగ్గించడానికి వివిధ నివారణ చర్యలు, చికిత్స ఎంపికలను వివరిస్తుంది.

**నివారణ:** క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడం వంటి మంచి పరిశుభ్రతను ప్రోత్సహించడం ఇన్ఫెక్షన్ల వ్యాప్తిని తగ్గిస్తుంది. పీసీవీ, ఇన్ఫ్లు యెంజా వ్యాక్సిన్లతో సహా టీకాలు, చెవి ఇన్ఫెక్షన్లకు దారితీసే అంటువ్యాధులను నిరోధించడంలో సహాయపడతాయి. పాసివ్ స్మోకింగ్ నివారించడం వలన చెవి ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని పెంచే హానికరమైన ఏజెంట్లకు గురికావడం తగ్గుతుంది. పాసిఫైయర్ వాడకాన్ని పరిమితం చేయడం, ముఖ్యంగా నిద్రలో వీటి వినియోగం తగ్గించటం, చెవి ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కనీసం ఆరు నెలల పాటు తల్లిపాలు ఇవ్వడం వల్ల, తల్లి పాలలోని యాంటీబాడీల వల్ల చెవి ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

**చికిత్స:** తీవ్రమైన బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు యాంటీబయాటిక్స్ సూచించబడతాయి. పూర్తి కోర్సును పూర్తి చేయడం చాలా ముఖ్యం. ఎసిటమైనోఫెన్ లేదా ఇబుప్రోఫెన్ వంటి ఓవర్-ది-కౌంటర్ నొప్పి నివారణలు అసౌకర్యాన్ని తగ్గిస్తాయి. అనాల్జెసిక్స్ లేదా యాంటీబయాటిక్స్ తో ఇయర్ డ్రాప్స్ సూచించబడవచ్చు. వేడి కాపరం వంటివి తాత్కాలిక నొప్పి ఉపశమనాన్ని అందిస్తాయి, వాపును తగ్గిస్తాయి. విశ్రాంతి, తగినంతగా ద్రవాహారం రికవరీ సమయంలో రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తాయి. తేలికపాటి ఇన్ఫెక్షన్లకు తక్షణ యాంటీబయాటిక్ చికిత్స చేయకుండా పరిశీలన కోసం సిఫార్సు చేయబడవచ్చు. టిమ్పానోస్టోమీ ట్యూబ్ చొప్పించడం వంటి శస్త్రచికిత్స జోక్యంను పునరావృతమయ్యే లేదా తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు పరిగణించబడతాయి.

**చివరగా :** తీవ్రమైన చెవి ఇన్ఫెక్షన్లు బాధను కలిగించవచ్చు, సరైన నివారణ చర్యలు, సకాలంలో చికిత్స వాటి ప్రభావాన్ని తగ్గించగలవు. మంచి పరిశుభ్రతను ప్రోత్సహించడం, టీకా షెడ్యూల్‌లకు కట్టుబడి ఉండటం, అవసరమైనప్పుడు వైద్య సంరక్షణను కోరడం ద్వారా, తల్లిదండ్రులు, వైద్యులు తీవ్రమైన చెవి ఇన్ఫెక్షన్ల నుండి పిల్లలను రక్షించగలరు.

## దేశాభివృద్ధే బీజేపీ ప్రభుత్వ లక్ష్యం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి, కృష్ణాజిల్లా బిజెపి అధ్యక్షులు గుత్తికొండ రాజబాబు పిలుపుమేరకు ఆదివారం మచిలీపట్నం రూరల్ నవీన్ మిట్టల్ కాలనీ యందు గాంచలో అభియాన్ లో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వ యొక్క సుపరిపాలన గురించి, వారు చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్రరావు, జిల్లా నాయకులు తోట రంగనాథ రావు, చలమలశెట్టి రామకృష్ణ, వేములపల్లి వెంకటరమణ, స్వర్ణ మహదేవ మూర్తి ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు గజేంద్ర మాట్లాడుతూ మోడీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం పేదల సంక్షేమం దేశాభివృద్ధి లక్ష్యంగా చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు మోడీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాలు గురించి ఎంతో ఆనందం వ్యక్తపరిచారు.

## ఘనంగా దీనదయాళ్ వర్ధంతి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని దివిసీమలో బిజెపి నేతలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆదివారం అవనిగడ్డ 2వ వార్డులో బిజెపి మండల అధ్యక్షురాలు బచ్చు విజయలక్ష్మి ఆధ్వర్యంలో దీనదయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కౌలు రైతుల కన్వీనర్ జివి నగరాయులు, సీనియర్ నాయకులు భోగాధి చంద్రశేఖర్, అవనిగడ్డ నియోజకవర్గ కౌలు రైతుల కన్వీనర్ భూపతి సుబ్రహ్మణ్యంలతో పాటు పలువురు పాల్గొని దీనదయాళ్‌కు ఘన నివాళ్ళు అర్పించారు.



## కోలాహలంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వాసవీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని కోలాహలంగా నిర్వహించారు. ఆర్యవైశ్యుల కులదైవం అయిన వాసవీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం అమ్మవారిని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉదయం ప్రత్యేక పూజలు, అర్చనలు, కుంకుమ పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున టెంకాయలు, పసుపు, కుంకుమ, పూలు సమర్పించి పసుపుతో కూడిన నీళ్ళను వారుసా పోసి కర్పూర హారతులు ఇచ్చారు. ఈ గ్రామోత్సవంలో తీన్‌మార్ డప్పుల కోలాటాలకు అనుగుణంగా ఆర్యవైశ్య యూత్‌తో పాటు మహిళలు సైతం తన్మయత్వం చెంది డ్యాన్స్‌లు చేశారు. గ్రామోత్సవం అనంతరం అమ్మవారిని ఆర్యవైశ్య కళ్యాణ మండపానికి చేర్చి ప్రత్యేక పూజలు, అర్చనలు పలు రకాల హారతులు ఇచ్చి విశేషంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కొల్లిపార రాధాకృష్ణ, కోడూరు పవన్, కురాకుల బదిరి నారాయణ, ఘంటశాల రాజమోహన్‌రావు, దేసు మోహన్, మునగాల బాలకృష్ణారావులతో పాటు మహిళామణులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.

## మిత ఆహారం - ఉదయపు నడక ఆరోగ్యానికి ప్రాథమిక సూత్రాలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ప్రతిరోజూ మిత ఆహారంతో క్రమం తప్పని ఉదయపు నడకతో పూర్తి ఆరోగ్యాన్ని పొందవచ్చు అని ప్రముఖ వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. ఆదివారం మచిలీపట్నం జిల్లా పరిషత్ సెంటర్ లో శ్రీ వినాయక గుడి ప్రాంగణంలో రాష్ట్ర మిరియాల కాపునాడు, విజయవాడ సెంటినీ హాస్పిటల్స్ ఏర్పాటుచేసిన ఉచిత మెగా శిబిరం ను విశ్రాంత జిల్లా అదనపు పోలీస్ సూపరింటెండెంట్ సుశీలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ 50 సంవత్సరాలు పైబడిన వారు ప్రతి ఆరు నెలలకు హెల్త్ చెకప్ చేయించుకోవాలని అన్నారు. గుండెనొప్పి, గుండె బరువు, ఆయాసం, నడుస్తున్నప్పుడు గుండె దడ ఛాతిలో మంట వంటివి వచ్చినప్పుడు తక్షణమే వైద్యుల ని సంప్రదించి తగిన మందులు వాడాలని అన్నారు. పోషక ఆహారాన్ని మితంగా తీసుకొని క్రమం తప్పకుండా వారానికి ఐదు రోజులు నడక ఉన్నట్లయితే 50 శాతం మందులు నివారణ చేయొచ్చని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎడిషనల్ ఎస్పి సుశీలరావు మాట్లాడుతూ పేదవారి కోసం ఈ విధమైన వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. కుల సంఘాలు సేవ చేయడంలో పోటీ పడాలి కానీ ఇతరలు ని ద్వేషించడంలో కాదని అన్నారు. లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మచిలీపట్నంలో మిరియాల కాపునాడు ప్రారంభించినా గత ఎనిమిది సంవత్సరాల లో అనేక సేవా కార్యక్రమాలు, ఉచితంగా అంబులెన్స్ ఏర్పాటు చేయడం ఆదర్శప్రాయం అని అన్నారు. చిరంజీవికి పద్మవిభూషణ్ వచ్చిన సందర్భంగా మిరియాల కాపునాడు ఈ విధమైన వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నాలుగో డివిజన్ కార్పొరేటర్ పినిశెట్టి నాగ ఛాయాదేవి మాట్లాడుతూ ఎక్కువ మంది పేదవారున్న తమ డివిజన్లో ఈ విధమైన వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ద్వారా అనేకమంది పేదవారికి ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు. విజయవాడ వెళ్లి 2000 రూపాయలతో చేయించుకుని ఈసీజీ, 2ఎ ఎకో, కార్డియాలజీ పరీక్షలను, షుగరు బీపీ పరీక్షలను ఉచితంగా చేసి మందులు అందించడం ఆదర్శప్రాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మిర్యాల కాపునాడు అధ్యక్షుడు గంటా సురేష్, నాలుగవ వార్డు మాజీ కౌన్సిలర్ చలమలశెట్టి రమేష్, ఊస చంటి, పొన్నూరు సోమశేఖర్, పినిశెట్టి వేణు, బందారు సాంబశివరావు, కోన ప్రేమ్ ఛంథ్, మేక జగదీష్ సెంటినీ హాస్పిటల్ ఏజీఎం కే.పెదబాబు డాక్టర్ శ్రీపతి పాల్గొన్నారు.



## రోడ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఆదివారం స్థానిక 8వ డివిజన్ విశ్వబ్రాహ్మణ కాలనీలో 9వ డివిజన్ సెంట్ ప్రన్సిస్ స్కూల్ ఎదురుగా పార్క్‌లో అనంతరం 50వ డివిజన్‌కి సంబంధించి ఉదయం 11 గం లకు టెంపుల్ కాలనీ ఆంజనేయ స్వామి గుడి దగ్గర వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి సచివాలయనికి 20 లక్షల రూపాయల గడప గడప నిధులతో మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ పేర్ని కృష్ణ మూర్తి (కిట్టు) సీసీ రోడ్స్, సీసీ డ్రైన్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ శీలం భారతి, పట్టణ వైస్సార్సీపీ అధ్యక్షులు షైక్ సిలర్ దాదా, సీనియర్ నాయకులు బూరగడ్డ రమేష్ నాయుడు, చిటికిన నాగేశ్వరరావు, 8వ డివిజన్ కోర్పొరేటర్ చిన్న, 9వ డివిజన్ కోర్పొరేటర్ రాసంశెట్టి వానిశ్రీ, 50వ డివిజన్ కోర్పొరేటర్ మరీదు రటలమ్మ, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, డివిజన్ల ఇంచార్జ్లు, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, వైస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పేర్ని కృష్ణమూర్తి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** ఇటీవల భారత్ ప్రభుత్వం పివి.నరసింహారావుకి భారతరత్న అవార్డు ఇచ్చిన సందర్భంగా స్థానిక మున్సిపల్ పార్క్‌లో మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ పేర్ని కృష్ణ మూర్తి (కిట్టు) పి.వి.నరసింహారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ శీలం భారతి, పట్టణ అధ్యక్షులు షైక్ సిలర్ దాదా, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పి వి నరసింహారావు అభిమానులు పాల్గొన్నారు.

## గాజులపాడులో పేకాట శిబిరంపై మెరుపు దాడి




**నందివాడ,మేజర్ న్యూస్:** కృష్ణాజిల్లా ఎస్పీ నయీం ఆస్మీ ఉత్తర్వులు మేరకు గుడివాడ డిఎస్పీ పి.శ్రీకాంత్ ఆదేశాల మేరకు రూరల్ సీఐ యేసు బాబు పర్యవేక్షణలో నందివాడ మండలం గాజులపాడు గ్రామంలో పేకాట ఆడుతున్నారని ఎస్ఐ చంటిబాబుకు అందిన సమాచారంతో పోలీసు సిబ్బందితో ఆదివారం మెరుపు దాడి చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఎన్. చంటిబాబు మాట్లాడు తూ దాడిలో 4 వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నగదు 3100 రూపాయలు స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్.చంటి బాబు తెలిపారు. నందివాడ పోలీసు స్టేషన్ పరిధిలో పేకాట,చిత్తులాట, కోడిపందాలు జూదాలు ఆడేవారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరు గుతుందని ఎస్.ఐ చంటి బాబు హెచ్చరించారు. నందివాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైన అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని నందివాడ మండల ప్రజలను ఎస్సై ఎన్.చంటిబాబు కోరారు.

## కనుల పండుగల రామలింగేశ్వర స్వామి కళ్యాణం





**నందిగామ, ఫిబ్రవరి 11,మేజర్ న్యూస్:** నందిగామ ప్రాంతానికి చెందిన కాపా కుటుంబ సభ్యులు సమక్షంలో భద్రచలంలొ కన్నుల పండుగగా కాపా వంశీయుల అద్వర్యంలో శ్రీ అన్నపూర్ణా సమేత శ్రీ రామలింగేశ్వరస్వామీ వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శత జయంతి మహోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాపు వంశస్థులు తంగిరాల సౌమ్యకి, టిడిపి నాయకులు వాసిరెడ్డి ప్రసాద్, శాఖమూరి స్వర్ణలత, కూరగంటి ప్రవీణాలకు శాలువాతో సన్మానించారు.గత వంద సంవత్సరాలుగా అన్నదాన సత్రం అందరికీ అందుబాటులో విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా కాపా వంశస్థులు ప్రత్యేక పూజలు, అనంతరం భారీ అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపా రామ సీతమ్మ, కాపా కృష్ణ ప్రసాద్,కాకతీయ అపోలో విద్యా సంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్, ప్రముఖ హోమియో వైద్యులు కాపా భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శత జయంతి మహోత్సవములు





### కన్నులపండుగాగా హోమం

### అకట్టుకున్న ఆలయాభివృద్ధి

### విశేష పూజల్లో పాల్గొన్న కాపా వంశీయుల

**విజయవాడ, మేజర్ న్యూస్ :** భక్తులు కొరిన కొర్కెలు తీర్చే భొలాశంకరుడు, పిలిస్తే పలికే అమ్మ అన్నపూర్ణా దేవిలు కనుల ముందే ఉన్నట్లుగా శ్రీ అన్నపూర్ణా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి శత జయంతి మహొత్స వాలు ఘనంగా జరుగుతున్నాయి. భద్రాచలం శివాలయంలో శత జయంతి ఉత్స వాలను కాపా వంశీయులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీ గణపతి పూజ,గొపూజ,అఖండ స్ధాపన తదితర పూజా ఘనంగా జరిగాయి. లోక కళ్యాణం కోసం హోమం అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు.ట్రస్ట్ ప్రతినిధులైన కాపా వంశీయులు మాట్లాడుతూ 100సంవత్సరముల క్రింతం భద్రాద్రి శ్రీ రామచంద్రుల వా క్షేతంనందు ప్రతిష్ట చేయబడిన శ్రీ అన్నపూర్ణా సమేత శ్రీ రామలిగేశ్వర స్వామి వార్ల అలయం అత్యంత మహిమాన్వత క్షేత్రంగా విరాజిల్లుతుందన్నారు. తమ పూర్వికులు 100 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ దేవాలయం, మఠం వలన మేమం ఎంతో మంది భక్తులకు భోజన సౌకర్యం, వసతి సౌకర్యం కల్పిచడం అనందంగా ఉందన్నారు.

ఈ సందర్బం గా పలువురు అద్యాత్మిక పండితులు మాట్లాడుతూ కాపా వంశీయుల సేవలు ఏనలేనివని పేర్కొన్నారు.. అనంతరం, ట్రస్ట్ చైర్మన్ కాపా రామసీతమ్మ,కాపా కృష్ణప్రసాద్,కాపా రవీంధ్రనాధ్,కాపా భాను ప్రసాద్ లు స్వామి వారి సేవ చేయడం తమకు పూర్వికులు అందించి అదృష్ణమని వివరించారు అలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని,ప్రస్తుతం ఎటువంటి లొటు లేకుండా సుమారు రూ.35లక్షలతో అలయాన్ని అభివృద్ధి చేశామన్నారు. అన్ని హంగులతో అల యం రూపుదిద్దుకుందని వివరించారు.. గొవింద స్వామి మఠంలో భక్తుల సౌకర్యార్ధం గదులు ఏర్పాటు చేశామన్నారు. కుటుంబంలొని ప్రతిఒక్క సభ్య లు,భక్తుల సహాయ సహకారాలతొనే ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు.

# కాపా వంశీయుల ఆధ్వర్యంలో శతజయంతి మహోత్సవాలు





**నందిగామ, ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్:** కాపా వారి వంశీయుల ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం మిధిలా నగర్ లోని రామాలయం అన్నదాన సత్రం ఎదురుగా ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి (శివాలయం) ఆలయంలో శతజయంతి మహోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఉమ్మడి కృష్ణా జిల్లా శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు పట్టణానికి చెందిన కాపా రామలక్ష్మమ్మ సేవా కమిటీ ఆధ్వర్యంలో కాపా వంశీయులైన కాపా కృష్ణ ప్రసాద్, కాకతీయ విద్యా సంస్థల అధినేత కాపా రవీంద్ర, ప్రముఖ హోమియో వైద్యులు కాపా భానుప్రసాద్ లు శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ శతజయంతి మహోత్సవాలు నిర్వహిస్తున్నారు.అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను శాలువాతో సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే -ఎమ్మెల్సీ సోదరులు కాపా వంశీయులను ప్రత్యేకంగా అభినందించారు. భద్రాచలంలో వారి వంశీయులు ఆధ్వర్యంలో శతజయంతి ఉత్సవాలు నిర్వహించడం ప్రశంసనీయమని వంశీయుల సాంప్రదాయాలను, ఆచారాలను గౌరవిస్తూ భక్తి మార్గంలో కాపా సోదరులు పయనించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో సీతారాములను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి సేవకుడిగా పని చేస్తా



**కృత్తివెన్ను, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ :** మీ అమూల్యమైన ఓటుతో నన్ను ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తానని వైసిపి పెడన ఇంచార్జ్ ఉప్పాల రాము చిన్న గొల్లపాలెం ప్రజలను అభ్యర్థించారు. ఆదివారం ప్రజా దీవెన కార్యక్రమం సర్పంచ్ పెను మాల సునీల్ ఆధ్వర్యంలో భారీగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పాల రాము, కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ హారిక గడపగడపకు వెళుతూ వైసీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాపక్షపాతి, పేదల ఆరాధ్య దైవం అని కొనియాడారు. విద్యా, వైద్యం, రైతు భరోసా, ఆసరా, చేయూత తదితర ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలందరికీ మేలు జరిగే విధంగా పనిచేసిన గొప్ప నాయకుడని వివరించారు. ప్రతి కుటుంబం లబ్ధి పొందితేనే ఆదరించమని జగనన్న కోరుతున్నారని మీరందరూ మంచి మనసుతో ముఖ్యమంత్రిగా జగనన్నను, పెడన ఎమ్మెల్యేగా ఉప్పాల రాముని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, జడ్పిటిసి మైల రత్నకుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నింటి మహేష్, వైసీపీ మండల కన్వీనర్ వైదాని వెంకటరాజు, సచివాలయాల కన్వీనర్ కొక్కలిగడ్డ బాపూజీ, దేవస్థాన చైర్మన్ పట్టపు నాగేశ్వరరావు, ఫిషరీస్ ప్రెసిడెంట్ కొప్పాడి ఏడుకొండలు, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ జెల్లా భూపతి, సచివాలయ కన్వీనర్ కొప్పాడి సురేష్, రైతు భరోసా మండల చైర్మన్ నల్లగంగుల సాల్మన్ రాజు, ఎస్సీ సెల్ కన్వీనర్ పాలపర్తి జాన్ రత్నం నాయకులు ఈదా జాన్ కిషోర్, బోల్ల సూరిబాబు,మైల వీర్రాజు, రమేష్, యాళ్ళా దాసు, వెంకటరత్నం, పెద్దసింగు దావీదు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## నేత్రానందంగా స్వామి వారి కళ్యాణం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** స్వామి వారి శాంతి కళ్యాణం నేత్రానందంగా నిర్వహించారు. మండల పరిధిలోని వేకనూరులో వేంచ్చేసి ఉన్న ఉషా పద్మిని సమేత సూర్యనారాయణ స్వామి వారికి శాంతి కళ్యాణం నిర్వహించారు. ఆదివారం వేకువ జామునే ఆలయ అర్చకులు దివి నరసింహామూర్తి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి సహస్ర నామ పూజలు అనంతరం స్వామి వారిని విశేషంగా అలంకరించారు. అనంతరం స్వామి వారి శాంతి కళ్యాణం వేద మంత్రోఛ్ఛారణల నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గోని స్వామి వారి కళ్యాణం తిలకించి తీర్ధప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త తుంగల వీర వసంతరావు స్వయంగా పర్యవేక్షించారు,

# దీన దయాళ్ ఉపాధ్యాయ స్ఫూర్తితోనే మోడీ పరిపాలన : జయప్రకాష్ నారాయణ



తుళ్లూరు మేజర్ న్యూస్ : భారతదేశ మానవతా వాది ఏకత్వ సాత్వికుడు దీన దయాళ్ ఉపాధ్యాయ స్ఫూర్తితోనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగిస్తున్నారని కేంద్ర కార్మిక శాఖ బోర్డు చైర్మన్ వల్లూరు జయప్రకాష్ నారాయణ పేర్కొన్నారు ఆదివారం రాజధాని తుళ్లూరు మండలం పెద్ద పరిమి గ్రామంలో సరిపూడి సాంబశివరావు నేతృత్వంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా బిజెపి పతాకాన్ని ఎగురవేసి స్వర్గీయ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమా లవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకా లను అందిస్తున్నట్లు వివరించారు అంతేకాకుండా కరోనా కష్టకాలం లో పేదలకు 18 వేల రూపా యలు విలువచేసే వ్యాక్సిన్ని ప్రతి ఒక్కరికి అంద జేసిన ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కు తుందని అన్నారు దీంతో పాటు ప్రతి ఒక్కరికి రేషన్ బియ్యాన్ని అందించడంతోపాటు ఎన్నో ఆర్థిక అభివృద్ధి చెందే పథకాలను ప్రవేశపెట్టిన ఘనత మోడీ ప్రభుత్వానికి సొంతమన్నారు తొమ్మిదిన్నర ఏళ్లలో ఎంతో అభివృద్ధి సాధించామని గత పాలకులు దశాబ్దాలు పరిపాలించిన సాధించని ప్రగతి మోడీ పాలక ప్రభుత్వం సాధించినట్లు వివరించారు భారతదేశంలో ఆర్థిక అభివృద్ధిలో నాలుగో స్థానానికి చేరుకున్నమనీ ఇదంతా మోడీ చేసిన అభివృద్ధిని అన్నారు స్వర్గీయ దీన దయాల్ ఉపాధ్యాయ 57వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన భారతీయ జనతా పార్టీ ఆవిష్కరణ తోపాటు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు నిత్యం ప్రజల కోసం హిందుత్వ భావాలను భారత దేశ ప్రజలకు అందించేందుకు కృషి చేసిన మహనీయుదని కొనియాడారు నీతివంతమైన పాలన అందించే రాజకీయ పార్టీలతో మైత్రి కొనసాగుతుందని అరాచక ప్రభుత్వ పాలకులకు బిజెపి చరమగీతం పాడుతుంది అన్నారు భారతదేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేసే విధంగా మోడీ పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య మండల బిజెపి అధ్యక్షుడు నీరుకొండ లక్ష్మీనారాయణ కొమ్మినేని సత్యనారాయణ పుట్టి సామ్రాజ్యం మండల స్థాయి కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# పీవీకి భారతరత్న ప్రకటనపై సర్వత్రా హర్షం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాజకీయ చతురుడు.. రాజీ పడని అపర చాణక్య డు.. రాజనీతి కోవిదుడు.. తాత్వికుడు.. సాత్వికు డు.. బహుభాషా పండితుడు.. అన్నిటినీ మించి పదహారణాల తెలుగువాడు మన పాములపర్తి వెం కట నరసింహారావు అని ఆంధ్రకేసరి అభిమాన సంఘం నేత, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి) కీర్తించారు. ఒక మనిషిలో ఎన్ని గుణాలు, సుగుణాలు.. ఒక రాజకీయవేత్తలో ఎన్నెన్ని కోణాలు ఉండాలో అన్నన్నీ సమపాళ్ళలో ఉన్న విలక్షణమైన వ్యక్తిత్వం, విజ్ఞానంతో కూడిన తేజస్సు, విశిష్టమైన యశస్సు పీవీ సొంతమని కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి, మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడం పట్ల సంపూర్ణ హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం ఆంధ్రకేసరి అభిమాన సంఘం ఆధ్వర్యంలో శంకర్‌విలాస్ సెంటర్లోని ప్రకాశం చౌక్ వద్ద పీవీ చిత్రపటానికి పలువురు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రిగా ఇటు ఆంధ్రప్రదేశ్, మాజీ ప్రధానిగా అటు భారతదేశం ప్రయోజనాలు కాపాడడంలో పీవీ క్రియాశీలకంగా వ్యవహరించారని వ్యాఖ్యానించారు. ఆర్థిక సంస్కరణల విరించిగా పీవీ నిర్ణయాలే భారతావనికి దిక్సూచిగా మారాయని తెలిపారు. ప్రతి తెలుగు వాడు గర్వపడేలా ఆయన ప్రస్థానం సాగిం దనీ.. అందుకే తెలుగు తల్లి ఒడిలో ఆయనకు సుస్థిర స్థానం లభించిందనీ.. పేర్కొన్నారు. అలాంటి మహోన్నతుడైన తెలుగు తేజానికి దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డు వరించడం ఒక్క తెలుగు వారికే కాక యావత్ భరతజాతికే గర్వకారణమని ఆచారి అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, బ్రాహ్మణ సేవా సమితి కార్యదర్శి బాలకృష్ణ, పొత్తూరి శ్యామ్, గీతామందిరం చైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, క్లస్టర్ ట్రెజరర్ మహేంద్ర గులేచా, పరశురామ బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధి కప్పగంతుల ఆదిలక్ష్మి, అన్నం రాజు సాయిరాం, అయితి సతీష్, ఆదిత్య రామ కృష్ణ, దేవిడ్, నాగార్జున, విజయారెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ పతాకాన్ని తగలబెట్టిన వారిని శిక్షించాలి



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు మండలం పచ్చలతాడిపర్రు గ్రామంలో వైకాపాకు చెందిన వారు తెలుగుదేశం పార్టీ పతాకాన్ని తగలబెట్టి జండాకున్న తాడుతో బస్సు షెల్టర్ పై వైసీపీ జెండాను కట్టిన ఘటన నిన్న రాత్రి చోటు చేసుకుంది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అభిమానులకు జాతీయ పతాకం వంటి తెలుగుదేశం పార్టీ జెండాను తగలపెట్టిన నేపథ్యంలో పొన్నూరు పట్టణ మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పచ్చలతాడిపర్రు గ్రామంలో రోడ్డుపై బైఠాయించి ,రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జెండాను తగలపెట్టిన వైకాపా పుష్కర మూకలు వికృతి ఆనందం పొందుతున్నాయని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కుక్క మూతి పిందెలు పచ్చలతాడిపర్రు గ్రామంలో అర్ధరాత్రి టిడిపి జెండాను తగలబెట్టి తమ నీచ నికృష్ట రూపాన్ని బయటపెట్టుకున్నాయని దుయ్యబట్టారు. ఇటువంటి పిరికిపంద చర్యలతో టిడిపి కార్యకర్తలు అభిమానులు నాయకుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయలేరని ఈ సంద ర్భంగా హెచ్చరించారు. ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక ఇలాంటి నీచపు చర్యలకు పాల్పడిన వైసిపి గుండాలను పోలీసులు అరెస్ట్ చేయాలని లేదంటే న్యాయపోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. గతంలో కూడా అదే ప్రాంతంలో టిడిపి జెండా దిమ్మెను కూల్చి రెచ్చగొట్టే చర్యలకు పూనుకున్నారని అప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు తగిన చర్యలు తీసుకోకపోవడం వలనే మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతమయ్యాయని వారు ఆరోపించారు. ఇలాంటి చర్యలు పునరావృతం అయితే సహనానికి ఒక హద్దు ఉంటుందని పోలీసు యంత్రాంగం గుర్తుంచుకోవాలని నిందితులను కఠినంగా శిక్షించకపోతే గ్రామాలలో ఇలాంటి అసాంఘిక చర్యలకు పూనుకొని శాంతి భద్రతలు లోపిస్తాయని తెలియజేశారు. జి బీసీ రోడ్డుపై బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులను పోలీస్ యంత్రాంగం నిరసన ఆపే ప్రయత్నం చేసి విఫలమైంది. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు వారు హామీ ఇవ్వటంతో రాస్తారోకోను విరమించారు . అనంతరం పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, నిడుబ్రోలు అధ్యక్షులు జాగర్లమూడి సుధీర్, పొన్నూరు నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎద్దు సోంబాబు, పచ్చలతాడిపర్రు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యలవర్తి శేషగిరిరావు, నాయకులు సోమేపల్లి శ్రీనివాసరావు, మల్లంపాటి వాసు, మధు, చిల్కా రవి, బాజీ సాహెబ్, నిమ్మగడ్డ ధర్మారావు, హుస్సేన్, మున్నంగి సుబ్బారెడ్డి, గరిగంటి సాయిబాబు, చిల్కా విజయ్, సందీప్ గౌడ్, బాజీ, అప్పారావు, పూర్ణ పాల్గొన్నారు.

# గుంటూరు పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొమ్మినేని దరఖాస్తు




తుళ్లూరు మేజర్ న్యూస్ : గుంటూరు పార్లమెంటు నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజధాని ప్రాంతానికి చెందిన కొమ్మినేని సురేష్ దరఖాస్తు చేశారు ఆదివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా అమరావతి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని సురేష్ మాట్లాడుతూ అమరావతి ఏకైక రాజధానిగా కాంగ్రెస్ మాత్రమే చేయగలుగుతుందన్నారు అదే దృక్పథంతో రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని తప్పకుండా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు గుంటూరు పార్లమెంటు అభ్యర్థిత్వానికి తమ దరఖాస్తును వార్ రూమ్ కి అందజేసినట్లు వివరించారు.

# సంచార జాతుల కుటుంబాలకు దోమతెరలు పంపిణీ



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: మలేరియా, డెంగీ,విషజ్వరాల నుండి దోమతెరలు కొంతమేరకు ఉపశమనం కల్పిస్తాయని కొలకలూరులోని గిరిజనులతో ట్రైబల్స్ ఛారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ రావూరి అంజలి చెప్పారు.రూరల్ మండలం కొలకలూరు గ్రామంలోని కాలువగట్టులపై నివాసం ఉంటున్న 12 నిరుపేద యానాదుల కుటుంబాలకు ఆదివారం ఆమె దోమతెరలు,బియ్యం పంపిణీ చేశారు.అంటువ్యాధులకు గురికాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన కనీస అవగాహన కోసం ఆమె గిరిజనులకు ముందుజాగ్రత్త చర్యలను వివరించినట్లు తెలిపారు.మురికి వాడల్లోని ప్రజలు అప్రమత్తంగా వుంటే ఆరోగ్యం మీ చేతుల్లో వుంటుందని లేదంటే ఆరోగ్యం ఆసుపత్రుల చేతుల్లోకి వెళుతుందని గిరిజనులకు హితవు పలికారు.ఒకవైపున విష సర్పాలు,మరోవైపు తీవ్రమైన దోమల బెడద వలన అనేక వ్యాధులు పొంచివున్నాయని ఆమె పేర్కొన్నారు.తీవ్రమైన చలి గాలులు,మంచు, గిరిజనులు నివాసం ఉంటున్న తాత్కాలిక పరదాలకిందకు రావడం వలన ఎంతో దయనీయకరమైన జీవితాలను గడుపుతున్నారని అంజలి ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి దుర్భరజీవితాలు కొనసాగిస్తున్న నిరుపేద గిరిజనులకు పక్కా గృహాలు నిర్మించి ఆదుకోవాల్%శీ%దిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రీసెర్చ్ స్కాలర్ కసుకుర్తి భూషణం,బందెల పుల్లయ్య,చిన రాయుడు పాల్గొన్నారు.

# రామనాథం ఆశ్రమంలో ఉచితంగా కళ్లజోళ్లు అందజేత



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి నగరంలోని రామనాథం చిన్నకోటయ్య శివపార్వతమ్మ వృద్ధుల సేవాశ్రమంలో ఆదివారం ఆశ్రమ నిర్వాహకులు రామనాథం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 105వ నేత్ర పరీక్ష శిబిరం జరిగింది. ఈ సందర్భంగా నేత్ర పరీక్షలు చేయించుకుని కళ్ళజోళ్ళు అవసరం ఉన్న 50 మందికి ఉచితంగా కళ్ళజోళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్, బీసీ సంక్షేమ సంఘం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షుడు తిరువీధుల కిరణ్, విజయ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కాగితాల స్వాతి, రవితేజ ట్రేడర్స్ అధినేత విట్టంశెట్టి నాగ కోటేశ్వరరావు, పిరమిడ్ మాస్టర్ దీపాల సాంబశివరావు తదితర స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు

## గుంటూరులో పార్కులను తీర్చిదిద్దుతున్నాం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు నగరాన్ని పూర్తి స్థాయిలో తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. స్థానిక శ్రీనివాసరావుపేటలో రూ.37 లక్షలతో అభివృద్ధి చేసిన రాఘవయ్య పార్కును ఆదివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుంటూరులోని అన్ని పార్కులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. వచ్చే ఐదేళ్లలో అన్ని రంగాల్లో గుంటూరును అగ్రగామిగా చేయడం లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. గుంటూరు నగరంలో గాంధీ పార్కును అభివృద్ధి చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఆహ్లాదాన్ని పంచడంతోపాటు వ్యాయామానిక ఉపయోగపడేలా అన్ని పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా తమ పాలన సాగుతోందని చెప్పారు. గుంటూరులోని కీలక ప్రాంతాలన్నింటిలో పార్కులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గేదెల నాగరంగమణి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆలయ కమిటీ సభ్యులతో ఆత్మీయ సమావేశం**

రాష్ట్రంలో దేవాలయాలకు మహర్దశ కల్పించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు శ్యామలానగర్ మూడో లైనులోని సంతోషిమాత ఆలయాన్ని ఆదివారం మంత్రి విడదల రజిని సందర్శించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ పూర్ణకుంభం, వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆలయాల్లో అర్చకులకు గౌరవ వేతనం అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందని తెలిపారు. సంతోషిమాత ఆశీస్సులతో వైఎస్సార్ సీపీ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆకాంక్షించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ వడ్లమాను రవితోపాటు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, భవనం వెంకటరామిరెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మఅర్పన దినోత్సవరి



పొన్నూరు మేజర్ న్యూస్ : వాసవి క్లబ్ స్వర్ణపురి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిఆత్మఅర్పన దినోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది . అమ్మవారి చిత్రపటాన్ని పల్లకిలో పెట్టుకొని ఊరేగింపుగా పొన్నూరు తోటమ్మ తల్లి దేవస్థానం నుండి హైలాండ్ సెంటర్ మీదగా ఎస్ పి పి రోడ్డు మీదగా శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కి చేరి క్లబ్ సభ్యులు గోత్రనామాలతో పూజా కార్యక్రమం జరిగినది తదుపరి ప్రసాదం పంపిణీ జరిగినది .ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు పొట్టి రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్వాధ్యక్షులు తాటికొండ వెంకట శివరామకృష్ణ ఆలపాటి శ్రీనివాసరావు తాటికొండ ఉమామహేశ్వరరావు బొలిశెట్టి రోశయ్య గుప్తా వాసవి క్లబ్ అధ్యక్షుడు ఆకి కిషోర్ సృజన్ వాసవి క్లబ్ వనిత అధ్యక్షురాలు ఊరా జయశ్రీ తేజస్వి పోలిశెట్టి వెంకట సుబ్బారావు నాగరాజు లింగమల్లి పద్మజ తదుపరి ఆర్యవైశ్యులు వాసి క్లబ్ సభ్యులు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొనినాలు

## నారా లోకేష్ ఆర్థిక సహకారంతో ఆధునాతన రాట్నాలు పంపిణీ



మంగళగిరి, మేజర్ న్యూస్ : చేనేతకు చేయూత కార్యక్రమంలో భాగంగా 9వ విడతలో మంగళగిరి పట్టణంలోని 27 వార్డుకు చెందిన 25 మంది చేనేత మహిళలకు చేనేత కమిటీ నాయకులు రాట్నాలు అందజేశారు. ఆదివారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో చేనేత కమిటీ నాయకులైన నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ రాట్నాలు పంపిణీ చేశారు. తమకు రాట్నాలు అందించాలని చేనేత మహిళలు నారా లోకేష్‌కు ఆర్జీ రూపంలో కోరగా వెంటనే స్పందించిన నారా లోకేష్ స్థానిక నాయకుల ద్వారా రాట్నాలు పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా రాట్నాలు అందుకున్న మహిళలు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'చేనేతకు చేయూత' పేరుతో నిరుపేద చేనేత మహిళ లబ్ధిదారులకు నూలువడికే రాట్నాల పంపిణీ చేస్తూ వారి భవితకు భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. నేతన్న నేస్తం పేరుతో వైసీపీ ప్రభుత్వం నేతన్నలను దగా చేస్తోందని విమర్శించారు. అలాగే వైసీపీ పాలనలో నేతన్నలపై దాడులు, ఆరాచకాలు పేట్రేగుతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నేతన్నలు జగన్ రెడ్డి సాగిస్తున్న మోసాలను గుర్తించుకోవాలని కోరారు. అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు నేతన్నలకు అండగా ఉ ంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు అబ్దుల్ మజీద్, బూదాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి వైకాపాలో అలజడి

మంగళగిరి మేజర్ న్యూస్ : మంగళగిరి నియోజకవర్గ వైకాపాలో అలజడి నెలకొంది. రెండు నెలల క్రితం మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే పార్టీకి, పదవికి రాజీనామా చేశారు. వైకాపా అధిష్టానం మంగళగిరి వైకాపా నియోజకవర్గ ఇంచార్జ్ గా గంజి చిరంజీవిని ప్రకటించింది. గంజి చిరంజీవి నియోజకవర్గ ఇంచార్జ్‌గా పని చేసుకుంటున్నారు. ఇటీవల ఆర్కే కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ఆర్కే వర్గీయులుగా ఉన్న కీలక నాయకులు తాడేపల్లికి చెందిన బుర్రముక్కు వేణుగోపాలరెడ్డి, మున్నంగి వివేకనందరెడ్డి, మంగళగిరి మండల నాయకులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, పట్టణ నాయకులు ఆకురాతి రాజేష్ తదితరులు ఏటకేలాకు వైకాపా అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీకి కట్టుబడి పని చేస్తామని స్పష్టం చేశారు. ఆర్కే వ్యతిరేకవర్గంగా ఉన్న ఎంటి ఎంసి వైకాపా అధ్యక్షులు దోంతిరెడ్డి వేమారెడ్డి, వేణుగోపాల రెడ్డి వర్గీయులు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గు మనే పరిస్థితులు నెలకొన్నాయి. గుంటూరు జిల్లా పార్టీ పరిశీలకులుగా ఉన్న ఎంపి ఆళ్ల అయోధ్య రామిరెడ్డిని తప్పించి, జిల్లా బాధ్యతలను విజయసాయిరెడ్డికి వైకాపా అధిష్టానం అప్పగించింది. ఇటీవల దుగ్గిరాల మండలంకు చెందిన వైకాపా కీలక నేతలు యడ్ల వెంకట్రావు, పాటిబండ్ల కృష్ణప్రసాద్ సోదరులు, యేళ్ల జయలక్ష్మీ తదితరులు నారా లోకేష్ సమక్షంలో టిడిపి కండువా కప్పు కున్నారు. వైకాపా లోని రెండు వర్గాల మధ్య గుంటూరు జిల్లా పరిశీలకులుగా ఉన్న విజయసాయిరెడ్డి చర్చలు జరిపారు. ఆర్కే పార్టీలో ఉన్న సమయంలో పట్టణ, రూరల్ అధ్యక్ష పదవులను ప్రకటించారు. ఆర్కే కు వైకాపా అధిష్టానంతో విభేదాలు పొడచూపటంతో సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి దోంతిరెడ్డి వేమారెడ్డిని ఎంటిఎంసి వైకాపా అధ్యక్షులు గా ప్రకటించారు. ఆర్కేకు బద్దవ్యతిరేకి అయిన వేమారెడ్డికి పదవి కేటాయించటంతో ఆర్కే కినుకవహించారు. ఇదే సందర్బంలో బిసి చేనేత కార్డు చూపించి గంజి చిరంజీవిని రేసులోకి తీసుకువచ్చారు. కాంగ్రెస్ లో చేరిన ఆర్కే వెంట పార్టీ క్యాడర్ ఎవరూ వెళ్లకపోవటంతో వైకాపా అధిష్టానం ఊపిరి పీల్చుకుంది. మంగళగిరి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్ధి ఎవరూ అనేది ప్రధాన చర్చ నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది. మంగళగిరి నియోజకవర్గ వైకాపాలో రెండు వర్గాలుగా విడిపోగా మధ్యలో సమన్వయం చేసుకోలేక గంజి చిరంజీవి నలిగిపోతున్నారు. సమన్వయం చేయాల్సిన వైకాపా అధిష్టానం నాన్చివేత ధోరణి దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తుంది. టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ , మున్సిపల్ చైర్మన్ గా పని చేసిన గంజి చిరంజీవిపై పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి. టిడిపిని విడీ వైకాపా చేరిన గంజి చిరంజీవి వెంట క్యాడర్ రాకపోవటం కూడ బలమైన కారణంగా కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు ఎమ్మెల్యే సీటు పై ప్రత్యేక దృష్టి పెట్టారు. వేమారెడ్డి అనుచరుడు మాజీ కౌన్సలర్ ఉడుతా శ్రీనివాసరావు ఎమ్మెల్యే సీటు కోసం బలంగా ప్రయత్నిస్తున్నారు. ఇటీవల విజయసాయిరెడ్డి మంగళగిరి పర్యటనలోనూ ఇప్పటి వరకు ఎమ్మెల్యే అభ్యర్ధి గంజి చిరంజీవే అని తెలపటం పలు అనుమానాలకు తావించింది. ఓ పక్క అభ్యర్ధి మార్పు అంటూ ప్రచారంకు ఊత్తం ఇచ్చినట్లైయింది. నియోజకవర్గంలో కీలకంగా ఉన్న వైకాపా నాయకులు మొక్కబడిగా వ్యవహరించటం చర్చనీయాంశంగా మారింది. వైకాపా అధిష్టానం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్ధి ఎంపికలో మార్పు చేస్తుందా? లేక గంజి చిరంజీవినే ప్రకటిస్తుందో వేచి చూడాల్సిందే. ఈ నెల 16 లోపు కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందని నియోజకవర్గ వైకాపా కీలక నేతలు భావిస్తున్నారు.

## జగన్ రెడ్డి అరాచకాలపై లోకేశ్ పూరించిన నాధమే శంఖారావం - నందం అబద్దయ్య



మంగళగిరి మేజర్ న్యూస్: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అరాచక పాలన, దౌర్జన్యాలను అణగదొక్కేందుకే టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం కార్యక్రమాన్ని ప్రారంభించారని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాలలో శంఖారావం ద్వారా పర్యటిస్తారని నందం అబద్దయ్య చెప్పారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు 40 రోజుల్లో 120 నియోజకవర్గాల్లో శంఖారావం పేరుతో నారా లోకేశ్ పర్యటిస్తున్నారని అన్నారు. రోజుకు మూడు నియోజకవర్గాలలో శంఖారావం కార్యక్రమం ఉంటుందన్నారు. శంఖారావం ద్వారా వివిధ ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను తెలుసుకుంటారని తెలిపారు. శంఖారావం ద్వారా టీడీపీ, జనసేన ప్రభుత్వం ఏర్పడ్డాక చేపట్టబోయే పథకాలను వివరిస్తారని చెప్పారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. యువగళం ద్వారా జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై, అరాచకపాలనపై గొంతెత్తి ప్రజలకు మద్దతుగా నారా లోకేష్ నిలిచారన్నారు. వైసీపీ నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర లోకేష్ పాదయాత్ర చేశారని వ్యాఖ్యనించారు. పాదయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలకు భరోసా ఇచ్చారని చెప్పారు. యువగళం పాదయాత్ర దిగ్విజయం కావడంతో వైసీపీ ఎమ్మెల్యేలు అటు ఇటు పరుగులు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ నాయకులు ఎన్ని కుతంత్రాలు చేసినా టీడీపీ విజయాన్ని ఆపలేరన్నారు. టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు శంఖారావం సభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నందం అబద్దయ్య కోరారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణం 20వ వార్డ్ ఇస్లాంపేటలో ఒంగోలు పట్టణానికి చెందిన సుబ్రహ్మణ్యం (30) ఆదివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు . గత కొంతకాలంగా ఇతను వార్డులో అద్దెకు ఉంటున్నాడు. ఆదివారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న అర్బన్ ఏఎస్ఐ షేక్ సుభాని ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# లూధరన్ చర్చి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మేకతోటి సుచరిత



మేడికొండూరు, మేజర్ న్యూస్: మండల పరిధి లోని వరగాని గ్రామంలోని లూధరన్ చర్చిలో ప్రధాన ద్వారం ప్రతిష్టా కార్యక్రమం ఆదివారం జరిగింది. కార్యక్రమంలో పత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వైఎస్ఆర్సిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త మేకతోటి సుచరిత పాల్గొని ఆ ద్వారాన్ని ఫాస్టర్ కోరగాటి విజయ రాజు ప్రార్ధనలు చేసి ప్రతిష్ట గావించారు. అనంతరం సుచరితకి తన ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు మరియు ఆ గ్రామ పెద్దలు, సంఘస్తులు సమక్షంలో ఆ ప్రాధన ద్వారాన్ని ప్రతిష్టించటం జరిగినది. తరువాత ఆ గ్రామంలోని తెలుగు బాప్టిస్టు చర్చి వెళ్లి అక్కడ ఫాస్టర్ ఆలూరి మాణి క్యరావు ప్రార్ధనలు చేసి సుచరిత తన ఆశీస్సుల ను అందించారు. ఆ గ్రామంలోని డా.బి.ఆర్.అంబే ద్కర్ విగ్రహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ మేడికొండూరు మండల కన్వీనర్ గారు, రాజేష్, బాజీ మేడికొండూరు, దొండా కోటిరెడ్డి సొసైటీ చైర్మన్ సానికొమ్ము యలమందారెడ్డి సర్పంచి, దామర్ల నాగేంద్రబాబు, మర్రి కోటేశ్వరరా వు, యొక్కంటి సాంబిరెడ్డి దొడ్డా రామిరెడ్డి దొడ్డా నరిసిరెడ్డి గోగులేటి ఏడుకొండల రెడ్డి బొక్కా మరియదాసు బొక్కా రాంబాబు బొక్కసం బాబు వార్డ్ సభ్యులు, గోపి దావాల బొక్కా వాసు, చిలక రవి పెనుమూరి చిన్నరాం, బొక్కా కోటేశ్వరరావు, బొక్కా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# నంబూరు ఇస్తమాలో మజ్జిగ, మంచి నీరు, వసతి ఏర్పాటు చేసిన నసీర్

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా నంబూరు లో జరుగుతున్న ఇస్తమలో దూర ప్రాంతాల నుండి వచ్చే ముస్లిం సోదరులకు 2 వ రోజు పలు సేవ కార్యక్రమంలు కొనసాగించిన గుంటూరు తూర్పు ఇంచార్జి నసీర్ మొహమ్మద్ ఇస్తమ కి దూర ప్రాంతాలనుండి వచ్చిన ముస్లిం సోదరులు ఎక్కడ ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని తన వంతుగా గుంటూరు తూర్పు నియోజకవర్గం రైల్వే స్టేషన్ బస్సు స్టేషన్ నుండి వచ్చే వారికీ ఉచిత ప్రయాణం ఏర్పాట్లు



చేశామని, సభ ప్రాంగణం దగ్గర శిబిర ఏర్పాట్లతో పాటు దాహార్తిని తీర్చటానికి మజ్జిగ, మరియు మంచి నీరు ఏర్పాటు చేశామని ఆ అల్లా దీవెనలు ప్రతి ఒక్కరికి అందాలని రాష్ట్ర ప్రజలందరికి శుభం చేకూరాలని కోరుకుంటున్నాని తెలియచేసారు ఈ కార్యక్రమం లో గుంటూరు తూర్పు టీడీపీ మైనారిటీ నాయకులు, యువత పాల్గొన్నారు.

# కొండవీడు మరింత అభివృద్ధి దిశగా అడుగులు - మంత్రి విడదల రజిని



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : తమ ప్రభుత్వ హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా కొండవీడుకు మహర్దశను తీసుకొచ్చామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. యడ్లపాడు మండలం కొండవీడులో అత్యంత వైభవంగా శనివారం కొండవీడు ఉత్సవాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఆదివారం మంత్రి విడదల రజిని ఉత్సవాలకు హాజరయ్యారు. కొండవీడులో కొండపై రెండో దశలో భాగంగా రూ.5 కోట్ల వ్యయంతో నిర్మించిన ఘాట్‌రోడ్డును ప్రారంభించారు. తొలుత మంత్రి విడదల రజనికి కలెక్టర్ లోతోటి శివశంకర్, జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పర్యాటకులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను మంత్రి పరిశీలించారు. హెలీ రైడ్ ను పరిశీలించిన ఆమె.. పర్యాటకుల కోసం ఇలాంటి సౌకర్యం కల్పించడం అభినందనీయమన్నారు. మరి కొన్ని ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం మంత్రి విడదల రజిని మాట్లాడుతూ కొండవీటి ప్రాశస్త్యం అమోఘమని చెప్పారు. గొప్ప వారసత్వ సంపదను భావితరాలకు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని, ఇందులో భాగంగా కొండవీడు ఉత్సవాలను ఎంతో వైభవోపేతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అద్దంకి రెడ్డి రాజుల పాలన వైభవాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, దీని కోసం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముందడుగు వేసిందని వివరించారు.

**2019 తర్వాతే కొండవీడుకు మహర్దశ**

కొండవీడు అభివృద్ధి సీఎం జగన్ మోహన్ రెడ్డికి ముందు ఆ తరువాత అన్న విధంగా మారిందని విడదల రజని చెప్పారు. 2019 ముందు ఎంతో చరిత్ర గలిగిన ఈ ప్రాంతం గురించి పట్టించుకున్న నాథుడు లేడని అన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక కొండవీడుకు కొత్త రూపు తీసుకొచ్చారని, ఈ మహత్తర కార్యం స్థానిక ఎమ్మెల్యేగా తన చేతులమీదుగా జరగడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఎందరో కళాకారులను అందించిన ఈ ప్రాంతం యొక్క చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె చెప్పారు. కొండవీడు పర్యాటక కేంద్రాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం 15 కోట్ల రూపాయలు నగర వనానికి ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ఎంతో చరిత్ర కలిగిన పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలకు జీవం పోసినట్లు అవుతుందని, ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోందని చెప్పడానికి కొండవీడు కోట అభివృద్ధి నిదర్శనమని ప్రకటించారు. రానున్న రోజుల్లో ప్రముఖ పర్యాటక కేంద్రంగా కొండవీడు తీర్చిదిద్దుతామని దీనికోసం మరింత సంకల్పంతో ముందుకు వెళతామని మంత్రి అన్నారు. అనంతరం మంత్రి హెలికాప్టర్ ఎక్కారు. హెలీ రైడ్‌లో పాల్గొని ఉత్సాహంగా గడిపారు. పర్యాటకులతో కలియతిరిగారు. కార్యక్రమంలో కలెక్టర్ లతోటి శివశంకర్, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలకు సముచిత గౌరవం ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే

పెదకాకాని మేజర్ న్యూస్ : రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి కృషి చేసిన ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని పెదకాకాని మండల పరిషత్ అధ్యక్షులు తుళ్ళి మిల్లి శ్రీనివాసరావు అన్నారు ఆదివారం పెదకాకాని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు బీసీల ఎస్సీ ఎస్టీల మైనార్టీల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం కృషి చేస్తూనే ఉందని అన్నారు బీసీలను పట్టించుకోలేదని ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని ఆయన అన్నారు పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య ఆధ్వర్యంలో పొన్నూరు



నియోజకవర్గంలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఏరియాలలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి కార్యక్రమాలను కోట్ల రూపాయలు వెచ్చించి నిర్వహించారని అన్నారు గత ప్రభుత్వాలు తమ సామాజిక వర్గానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చుకుంటూ బీసీలను ఎస్సీలను ఎస్సీలను మైనార్టీలను పట్టించుకు న్న దాఖలాలు లేవన్నారు రాజ్యాధికారంలో బీసీలకు సముచిత స్థానం ఇచ్చిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దేని అన్నారు నామినేట్ పదవులలో బీసీలకు పెద్దపీట వేసిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దే అన్నారు బీసీల్లో ఉన్న వివిధ ఉపకులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆయా కులాలకు సముచిత గౌరవాన్ని ఇచ్చినది కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు సమావేశంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# యాగరాజ స్వామి ఆరాధనోత్సవం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బ్రాడీపేట ఓంకార క్షేత్రంలో శ్రీ సరస్వతీ సంగీత విద్వత్ సభ ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజస్వామి 177వ ఆరాధనోత్సవాలు ఆదివారం వైభంగా నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు నిర్విరామంగా పంచరత్న కీర్తనలు ఆలపించారు. ప్రముఖ సంగీత విద్వాంసులు మాడభూషి వేదాంత నరసింహాచార్యుల శిష్యప్రశిష్యులు స్థానిక కళాకారులు త్యాగరాజ స్వామి కీర్తనలను శ్రావ్యంగా ఆలపించారు. వయోలిన్‌పై ధూళిపాళ్ల శ్రీనివాస్, పెరవలి లక్ష్మీజయతి, పి. నందకుమార్, మృదంగంపై యం. నగధరరావు, చావలి కృష్ణమోహన్, కె. సురేష్‌లు వాయిద్య సహకారం అందించారు.

# గృహనిర్బంధంలో కాంగ్రెస్ నేత జక్కా రవీంద్రనాథ్



పొన్నూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై. యస్ షర్మిలా పిలుపుమేరకు ఎన్ ఎస్ యు ఐ చేపట్ట తలపెట్టిన ముఖ్యమంత్రి ఇంటి ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో కసుకర్రుగ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ ఇంచార్జి జక్కా రవీంద్రనాథ్ కు పొన్నూరు పోలీసులు నోటీసులు ఇచ్చి గృహనిర్బంధం చేశారు. ప్రభుత్వ దుశ్చర్య ను జక్కా తీవ్రంగా ఖండించారు.

# మండలంలో బెల్టు జోరు మందుబాబులు పారాహుషార్

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల గ్రామాల్లో బెల్ట్ షాపులో జోరు ఊపొందుకోవడంతో మందుబాబులు పారాహుషార్ తో రోడ్లపై నడవలేని నడకలు వేస్తున్నారు. మండలంలోని రేవేంద్రపాడుగ్రామంలో బార్ అండ్ రెస్టారెంట్ లోని వ్యక్తులే బెల్ట్ షాపులను నిర్వహిస్తూ విచ్చలవిడిగా వేళా పాల లేకుండా అధిక ధరలకు అమ్మకాలు కొనసాగిస్తున్నారని మందుబాబులు గగ్గోలు పెడుతున్నప్పటికీ సంబంధిత పోలీసులు స్పందించకపోవడం విశేషం. రోజుకొక మందు బాబు కేసులను రిజిస్ట్రేషన్ చేయడం మినహా అధిక ధరలకు అమ్మకాలు కొనసాగించే రెస్టారెంట్ పైన గానీ ,బెల్ట్ షాపు.లు నిర్వహించే వ్యక్తులపై చర్యలు తీసుకున్న దాఖ లా.లు శూన్యం. మండల పరిధిలోని రేవేంద్ర పాడు గ్రామం సెంటర్ కావడంతో రెస్టారెంట్లో ఎనీ టైం అమ్మకాలు కొనసాగించడం వలన సామాన్యుల సైతం ఆ మార్గం కుండా వెళ్లేందుకు పలు ఇక్కట్లకు గురవుతున్నారు. ఎక్సైజ్ శాఖను విలీనం చేయడంతో దుగ్గిరాల నుండి తరలిపోవడంతో బెల్ట్ షాపులకు బార్ అండ్ రెస్టారెంట్లకు హద్దు అదుపు లేకుండా అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారని మందుబాబులు. దుమ్మెత్తి పోస్తున్నారు .గతంలో ఎక్సైజ్ అధికారులు అడపాదడపా రైడ్ వల్ల కాస్త మందగించిన ప్రస్తుతం షాపులు పైన రెస్టారెంట్ పైన నిఘా కొరవడంతో అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగిస్తున్నారనే వాదన. బలంగా విన వస్తుంది. మండల గ్రామాల్లో పుట్టగొడుగులా. వెలిసిన . బెల్ట్ షాపులను. నిర్వహించే యజమానుల పైన సమయపాలన లేకుండా అధిక ధరలకు అమ్మకాలు జరుపుతు.న్న బార్ అండ్ రెస్టారెంట్ పైన దా డులు లేకపోవడంతో ఇష్టారాజ్యముగా. అమ్మకాలు చేస్తున్నారని మందుబాబులు లబోదిబోమంటు న్నారు. రెస్టారెంట్.లో మందును కొలతలకు. తగ్గించి అమ్మకాలు కొనసాగిస్తున్నారనే. వాదన వినబడుతుంది .గ్రామాల్లో విచ్చలవిడిగా అమ్మకాలు బార్లలో సమయ లేకుండా అమ్మకాలు సాగించడంతో మందుబాబులు సమయం సందర్భం లేకుండా ముందును సేవించడంతో పొందుబాబులు నెమలికి నేర్పిన నడకల్లాగా రోడ్లపై నడవడంతో ప్రజలు బెంబేలు ఎత్తుతున్నారు. తక్షణమే అటు మంగళగిరి ఇటు దుగ్గిరాల పోలీసులు బార్ అండ్ రెస్టారెంట్ పైన బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి సమయపాలన పాటించే విధంగా అక్రమ అమ్మకాలు లేకుండా చూడాలంటూ ప్రజలు మందుబాబులు పదేపదే కోరుకుంటున్నాను.

# అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్ట్



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణం 10వ వార్డు ఎరుకుల వాడలో మేచర్ల జ్యోతి అక్రమంగా మద్యం విక్రయిస్తుందన్న సమాచారంతో అర్బన్ సిఐ భాస్కర్ ఆదేశాల మేరకు సిబ్బంది వెళ్లి ఆమెను అదుపులోకి తీసుకొని ఆమె వద్ద 7క్వార్టర్ బాటిళ్లను స్వాధీనపరుచుకున్నారు. కేసు నమోదు చేసి త్వరలో కోర్టుకు హాజరు పరుస్తామని సీఐ భాస్కర్ మీడియాకు తెలిపారు.

# ముస్లింలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి: షేక్ మహ్మద్ రఫీ



మంగళగిరి, మేజర్ న్యూస్: రాజకీయ పార్టీలు ముస్లింలను ఓటు బ్యాంకుగా చూడకుండా వారికి తగిన ప్రాధాన్యత కల్పిం చాలని మాజీ కౌన్సిలర్ షేక్ మహ్మద్ రఫీ అన్నారు. ఆదివా రం రాత్రి మంగళగిరి 29 వ వార్డులో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గోన్న రఫీ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, రాజకీయ నాయకులు ద్వితీయ స్థాయిలో ఉన్న మైనార్టీలను గుర్తించాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు మైనార్టీ లను గుర్తించి వారికి రాజకీయ, నామినేటేడ్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏ పార్టీ అయితే రాజకీయంగా మైనార్టీలకు ప్రాధాన్యత, నమ్మకం, కల్పింస్తుందో వారికే మా మద్దతు ఉంటుందని రఫీ స్పష్టం చేశారు. రాజకీ య అకాంక్ష కలిగిన ముస్లిం యువత ముందుకు రావాలని వారి నాయకత్వన్ని బలోపేతం దిశగా ముందుకు తీసుకువెళ్తామని అన్నారు. మంగళగిరి పట్టణం లో 10 వార్డులలోని ముస్లిం మైనార్టీ నాయ కులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద విద్యార్ధులకు ఉపకార వేతనాల పంపిణీ



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై కె.ఆర్.కె. ఈవెంట్స్ నిర్వహణలో డాక్టర్ కాసరనేని సదాశివరావు కళాసమితి 12వ నాటకోత్సవాలలో భాగంగా ఆదివారం పేద విద్యార్ధులకు ఉపకార వేతనాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు సంస్థ సభ్యులు యర్రా ఈశ్వరరావు అధ్యక్షత వహించారు, అతిథులుగా డాక్టర్ జక్కంపూడి సీతారామారావు, యస్.ఆర్.కె. ప్రసాద్, డాక్టర్ యర్రా నాగేశ్వరరావు, ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, ఉపాధ్యక్షులు లంకా విజయబాబు, కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సంస్థ నిర్వాహకులు రామకృష్ణప్రసాద్ కాట్రగడ్డ, రామినేని వెంకట్రావు తదితరులు పాల్గొని విద్యార్ధులకు ఉపకార వేతనాల పంపిణి జరిగింది. సభానంతరం శ్రీ కరణం సురేష్ మెమోరియల్ థియేటర్స్ గుంటూరు వారిచే బొమ్మిడి రామకృష్ణ రచన, దర్శకత్వంలో నాలోన నీవే నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఉదయం సుదర్శన్ సూపర్‌స్పెషాలిటి కంటి వైద్యశాల డాక్టర్ గణేషుని రాజేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# కలుషిత నీటి మరణాలు ప్రభుత్వ హత్యలే - మన్నవ మోహనకృష్ణ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు నరపాలక సంస్థ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని, కలుషిత నీటి మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేనని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆదివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో కాలుష్యం వెంటాడుతున్నా అధికారుల నిర్లక్ష్యం కారణంగా అమయాక ప్రజల ప్రాణాలు పెద్దసంఖ్యలో గాల్లో కలుస్తున్నాయని అన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం మాత్రం మొద్దనిద్ర వీడకపోవడం బాధాకరమన్నారు. నగరంలో కలుషిత నీరు వస్తోందని ప్రజలు కొద్ది రోజులుగా గగ్గోలు పెడుతున్నా... అధికార యంత్రాంగం స్పందించలేదన్నారు. మున్సిపల్ కుళాయిల్లో వచ్చే నీళ్లు తాగాలంటే భయపడే పరిస్థితి కల్పించారని అన్నారు. కలుషిత నీటి బాధితులకు వైద్యసేవలు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, శారదాకాలనీ, సంగడిగుంట, ఆనందపేట, కమ్మ శేషయ్య భవన్, సుద్దపల్లి డొంక, శ్రీనగర్, ఎటి అగ్రహారం, బ్రాడీపేట, తదితర ప్రాంతాల్లో మున్సిపల్ నీరు తాగి పలువురు వాంతులు, విరోచనాలతో అస్వస్తతస్తకు గురవుతున్నా వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ మాత్రం సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అనారోగ్యానికి గురైన వారందరికీ మెరుగైన వైద్యం అందిస్తున్నామని చెబుతున్నప్పటికి... వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. వందల సంఖ్యలో బాధితులు ఉన్నప్పటికి ప్రభుత్వం బాధితుల సంఖ్యను తక్కువ చేసి చూపుతోందన్నారు. శారదా కాలనీ, శ్రీనినగర్‌కు చెందిన పలువురు స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్లో చికిత్సపొందుతున్నారని, మరికొంత మంది వేర్వేరు అర్బన్ హెల్త్ సెంటర్లకు వెళ్లి ప్రాథమిక చికిత్స తీసుకుంటున్నారని, కొంతమంది ఆర్ఎంపీల వద్ద మందులు వాడుతున్నారని వారిని ప్రభుత్వం ఇంత వరకు బాధితులుగా గుర్తించలేదన్నారు. శనివారం ఉదయం నుంచి ఇప్పటి వరకు వేర్వేరు ప్రాంతాలకు చెందిన 29 మంది గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేరారని, బాధితుల సంఖ్య గంట గంటకు పెరగడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఎక్కువమంది కడపునొప్పి, వాంతులు, విరోచనాలతో బాధపడుతున్నారని, వీరిలో శారదాకాలనీకి చెందిన ఎం.పద్మ(18) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని, సంగడిగుంటకు చెందిన కొర్రపాటి ఓబులేసు (59) రెండురోజుల క్రితం ఆస్వస్థతస్థకు గురై గురువారం మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు గిరిజనులు, బడుగుబలహీన వర్గాలు నివసించే ప్రాంతాల పట్ల మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఘటనపై ప్రభుత్వం వెంటనే విచారణ కమిటీని నియమించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందించాలని మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు. గుంటూరు నగరంలో అస్తవ్యస్థంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి పైపులైన్లను బాగు చేసి ప్రజలకు రక్షిత మంచినీటిని సరఫరా చేయాలని ఆయన కోరారు.

# అట్టహాసంగా ప్రారంభమైన మంగళగిరి వాలీబాల్ లీగ్-3 పోటీలు



మంగళగిరి, మేజర్ న్యూస్: నియోజకవర్గ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్, వాలీబాల్ క్రీడాపోటీలను నిర్వహిస్తున్నారని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య అన్నారు. నారా లోకేష్ సహకారంతో మంగళగిరి వాలీబాల్ లీగ్-3 పోటీలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలను నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య స్థానిక టీడీపీ, జనసేన నాయకులతో కలిసి ప్రారంభించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. సరదాగా వాలీబాల్ ఆడుతూ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. వాలీబాల్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తిని కలిగి అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలని కోరుకున్నారు. మొదటి రోజు రెండు కోర్డ్‌లలో 8 జట్ల మధ్య పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ 58 జట్ల క్రీడాకారులు నారా లోకేశ్ క్రీడాప్రాంగణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో, ఫ్లడ్ లైట్ల వెలుతురులో నిర్వహించే పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. జగన్ రాష్ట్ర యువశక్తిని సర్వనాశనం చేశారని విమర్శించారు. మరో రెండు నెలల్లో లోకేష్ సారథ్యంలో మంగళగిరి స్వర్ణయుగం చూడబోతుందని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో క్రీడారంగం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుందని, పే అండ్ ప్లే పేరుతో ఒక గంట వాకింగ్ చేసుకోవాలన్నా డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి దాపురించిందన్నా రు. నారా లోకేష్ ఆధ్వర్యంలో జరిగే టోర్నమెం ట్‌లలో ఎలాంటి ప్రవేశ రుసుం తీసుకోకపోవడం అభినందనీయమన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు నారా లోకేష్ స్ఫూర్తితో ప్రథమ బహుమతి కింద లక్ష రూపాయలను మంచి కలపూడి వైష్ణవి, మాలెపాటి పుల్లయ్య చౌదరి, ద్వితీయ బహుమతి కింద 50 వేలను బొర్రా సాయి అరవింద్, తృతీయ బహుమతి కింద 25 వేలు నగదును ఇట్టా పెంచలయ్యలు నగదు బహుమతులు అందించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తమ్మిశెట్టి జానకీదేవి, కళ్లం రాజశేఖరరెడ్డి, దామర్ల రాజు, గుత్తికొండ ధనుంజయరావు, జగ్గారపు రాము, పడవల మహేష్, భోగి వినోద్, కందుల నాగార్జున, జనసేన నాయకులు మునగపాటి మారుతిరావు, జంజనం సాంబశివరావు క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య ఉపాధ్యాయునికి సాహితి సత్కారం



పొన్నూరు మేజర్ న్యూస్ : భారత కోకిల సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని విజయవాడలోని ఠాగూర్ స్మారక గ్రంధాలయం నందు ఆదివారం నవభారత నిర్మాత సంఘం, గాంధీజీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్, మల్లెతీగ వారి సంయుక్త ఆధ్వర్యంలో పుణ్యభూమి నాదేశం నమో నమామి పేరిట జరిగిన శతాధిక కవి సమ్మేళనం నందు పాల్గొన్న పొన్నూరు శ్రీ చైతన్య స్కూలు తెలుగు ఉపాధ్యాయులు బోడపాడుకు చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అకాడమీ సాహితీ పురస్కార గ్రహీత మండే సుబ్రహ్మణ్యం పాల్గొని క్లాత్ నెట్ అండి ధర్మ తినిపించు ఇవాళ ఫోన్ పే లో ఉంటే ఫోన్ పే కట్టేస్తా ఇప్పుడే లేపోతే గుర్తులేదు డబల్ డోర్ ఏమన్నా ఉందా ఎప్పుడు మీ నా ఆ బిడ్డ జ్యోతి జాగ్రత్త 'మాతృదేశం' అనే కవిత శీర్షిక తో తన ప్రతిభను కనబరిచారు. అందుకుగాను ఆయనను ఆంధ్రప్రదేశ్ తెలుగు సంస్కృత అకాడమీ అధ్యక్షులు డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి, నవ మల్లెతీగ సాహితి సంస్థ అధ్యక్షులు కలిమి శ్రీ ,గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్, చేతుల మీదుగా సాహితీ పురస్కారం అందుకున్నారు. ఏ విషయం తెలిసినా పాఠశాల ప్రిన్సిపాల్ సయ్యద్ బాషా మరియు ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఆయనను అభినందించారు.

# ఘనంగా చిల్లపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

మంగళగిరి, మేజర్ న్యూస్ : మంగళగిరి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఆదివారం రాత్రి నియోజకవర్గ జనసేన కార్యాలయంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జనసేన నాయకులు చిలపల్లి శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. తోలుత కాళి మాత అలయం నుండి టిడ్కో నివాస సముదాయం వరకు ర్యాలీ నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ స్వీట్లు పంపిణీ చేశారు. చినకాకాని షైన్ అశ్రమంలో చిల్లపల్లి జన్మదినం సందర్భంగా యూత్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వీట్లు, పండ్లు, చాక్ లేట్లు పిల్లలకు అందచేశారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ శేఖర్ , బడే కొమలి, మునగపాటి మారుతీరావు, వాసా శ్రీనివాసరావు, పవన్ తదితరులు పాల్గొన్నారు.